# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 08 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 345 పేజీలు 08 వెల : 6/-




## నెలాఖరులో కాళేశ్వరం నివేదిక

**ఇప్పటికే 115 మందిని విచారించిన కమిషన్**

**కమిషన్‌కు చేరిన నాటి మంత్రివర్గ నిర్ణయాలు**

**అధికారులతో పాటు ఇప్పటికే హాజరైన మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటుచేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికను దాదాపు సిద్ధం అయినట్లు తెలిసింది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి కమిషన్ తన నివేదికను అందజేయనున్నట్లు అధికారవర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సాంకేతిక తప్పిదాలు, నాణ్యతాలోపాలు, అవినీతిపై వచ్చిన ఆరోపణల నేపధ్యంలో జస్టిస్ ఘోష్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ ఏర్పాటు అయిన తర్వాత సుదీర్ఘకాలంపాటు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అయితే ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలతో పాటు అప్పటి ప్రభుత్వంలో నిర్ణయాలకు బాధ్యులైన వారిని మొత్తంగా ఇప్పటి వరకు 115 మందిని విచారించింది ఈ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ లోతుగా అధ్యయనం చేసింది. ఆతర్వాత సంబంధిత నిపుణులు, ప్రభుత్వ బాధ్యులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసి వారి వాంగ్మూలాలను రికార్డు చేసింది. విచారణ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు మంత్రి వర్గం ఆమోదం లేదన్న విమర్శలు వచ్చాయి. దీనిని నిర్ధారించుకునేందుకు ఇటీవల కమిషన్ మంత్రివర్గం నిర్ణయాల మినిట్స్‌ను కూడా తెప్పించుకుంది.

### అఫిడవిట్ల ఆధారంగా..

ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి ముందుగా కమిషన్ అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన తన్నీరు హరీష్‌రావులను కమిషన్ విచారించింది.

## ఈ ఏడాది 18 కోట్ల

# మొక్కలు నాటడమే లక్ష్యం

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లు మహిళలకే
- పదేండ్లు వారిని విస్మరించారు
- వనమే మనం, మనమే వనం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఘనంగా వన మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి, వారిని గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేండ్లు బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళలను విస్మరించిందని ఆరోపించారు. ఈ ఏడాది 18కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రిక ల్చర్ యూనివర్సిటీలోని బయోడైవర్సిటీ పార్కులో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి రుద్రాక్ష మొక్కను సీఎం నాటి వనమహోత్సవం-2025ను ప్రారంభిం చారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని సూచిం చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును ఆహ్వానిస్తూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలని అన్నారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఐదేండ్లు క్యాబినెట్‌లో మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళలను ప్రోత్సహిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి, వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాల న్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. అన్నిరంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## రేపు భారత్ బంద్

**25 కోట్ల మంది పాల్గొంటారు: కార్మిక సంఘాలు**



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ 10 కార్మిక సంఘాల వేదిక బుధవారం భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. మోదీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక, దేశ వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని కోరింది. దేశవ్యాప్తం గా జరగనున్న ఈ సమ్మెలో బ్యాంకింగ్, బీమా, తపాలా, బొగ్గు గనులు, జాతీయ రహదారులు, నిర్మాణ రంగాలకు చెందిన 25 కోట్ల మందికి పైగా పాల్గొంటారని పేర్కొంది. దేశవ్యాప్తంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల్లోకి కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసకు చెందిన అమర్జీత్ తెలిపారు.

## 10న తెలంగాణ కేబినెట్

**లోకల్ బాడీ ఎన్నికలు, రాజీవ్ యువ వికాసం స్కీం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ తదితర అంశాలపై కేబినెట్ సమావేశంలో చర్చ**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 10వ తేదీన కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కేబినెట్ సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను వెలువరించింది. సెప్టెంబర్ 30వ తేదీ లోపు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ కేబినెట్ సమావేశంలో లోకల్ బాడీ ఎన్నికలపై ప్రత్యేకంగా చర్చ జరిగే అవకాశాలు ఉన్నట్టుగా తెలిసింది. వీటితో పాటు రాజీవ్ యువ వికాసం స్కీం, బనకచర్ల అడ్డుకోవడంపై స్టేట్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి, అడ్మిషన్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ, సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. దీంతోపాటు వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సంబంధించిన అంశాలపై చర్చించడంతో పాటు ఈ వర్షాకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్టుగా సమాచారం.

## అక్బరుద్దీన్ కాలేజీకి నోటీసులు ఇవ్వరేం?

**గరీబోళ్ల ఇళ్ల మీదకే హైడ్రాను పంపిస్తారా: సంజయ్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన్ కాలేజీ జోలికి వెళ్లబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూరత్వమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా..? సంబంధిత అధికారి నిర్ణయమా..? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా..? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి..? అని ప్రశ్నించారు. సోమవారం జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేటలో సంజయ్ మీడియాతో మాట్లాడారు. మూసీ పరీవాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న ఇళ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల నివాసాలను ప్రభుత్వం కూల్చివేసిం దని.. వాళ్లు మనుషులు కాదా..? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా..? అని నిలదీశారు. అక్బరుద్దీన్ కాలేజీ భవనానికి నోటీసులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జా చేసిన వారికి మద్దతు పలుకుతున్నారని మండిపడ్డారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారని.. ఇదేం పద్ధతి అని నిలదీశారు. ఒవైసీ ఆస్తులు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా..? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా..? సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని సంజయ్ డిమాండ్ చేశారు.

## నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి..!

**రేవంత్ పాలనలో జరుగుతున్నది ఇదే**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు డిల్లీకి.. అన్నట్లుగా రేవంత్‌రెడ్డి పాలన సాగుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణకు నష్టం కలిగించే కార్యక్రమాల కోసమే సీఎం ఢిల్లీ వెళ్తారని.. ఇప్పుడు కూడా అందుకే వెళ్లారని, అంతకు మించి ఆయన చేసేదేమీ లేదని విమర్శించారు. సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ నేతలు బీఆర్‌ఎసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. ఉద్యోగుల జీతాల నుంచి తల్లిదండ్రుల సంక్షేమం కోసం 10 శాతం ఇవ్వాలని సీఎం మాట్లాడినట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు. అలాగైతే అడ్డదారిలో అధికారంలోకి వచ్చి, నయవంచన చేసిన ఆయనకు ఏం కోత పెట్టాలని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలకు కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయకపోవడంతో అవి మూలన పడ్డాయన్నారు. ఊళ్లలో బల్బులు పెట్టేవాళ్లు కూడా లేరని, పాలన పడకేసిందని చెప్పారు. నిజం నిలకడ మీద తెలుస్తుందన్నట్లుగా.. కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైందన్నారు. కాళేశ్వరం నీళ్లు మెదక్‌కు కూడా వస్తాయని, మోటార్లు ఆన్ చేయాలని అడిగితే పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. నిజం చెప్పే ధైర్యం లేక ఉత్తమ్ అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అంటే కేసీఆర్‌కు చాలా ఇష్టమని, ఇక్కడ నాలుగు లైన్ల రోడ్లు, డివైడర్లు, అద్భుతంగా నిర్మించారని చెప్పారు. ఈ ప్రాంతంలో చిట్టచివరి ఆయకట్టు వరకు నీళ్లందేలా చేశారన్నారు. శ్రీశైలంలో వరద వచ్చి 36 రోజులు అయ్యింది అబద్ధమా? మోటార్లు ఆన్ చేయనిది అబద్ధమా? 65 శాతం నీటిని వినియోగించకుండా ఏపీకి వదిలింది అబద్ధమా? అని హరీశ్ ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తి కృష్ణా నీళ్లు తీసుకుపోతుంటే నువ్వు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకుండా మోసం చేయడం అబద్ధం కాదా? అని నిలదీశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 08-07-2025



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా ప్రాంగణం పరిశీలన

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో జులై14న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు విచ్చేయునున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ బహిరంగ సభ నిర్వహించుటకు కార్యకర్తలు మరియు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ , తిరుమల గిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండగడుపుల శ్రీను మాదిగ గారి ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా,, బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి తదనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీను మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గారికి హృదయపూర్వక జన్మదిన మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిట్టగడుపుల పురుషోత్తం,మండల నాయకులు మిట్ట గడుపుల సతీష్ ,కళామండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ఎర్ర అనుదీప్ మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి ఇన్చార్జ్ తడకమల్ల పరుశురాం, కళామండలి మండల ఇంచార్జ్ కొమ్ము అంజనేయులు, బొంకూరి నాగయ్య,కొండగడుపుల నవీన్,మరికంటి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బస్తాలు కావాలంటే...

### పురుగు మందులు కొనాల్సిందే.. యూరియా బస్తాలకు పురుగు మందులు

### లింకు పెడుతున్న ప్రైవేటు వ్యాపారస్తులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలి : రైతు గుగులోతు భాను ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి మండలంలో ప్రైవేటు పురుగుమందుల షాపు యజమానులు రైతులు యూరియా అడిగితే లేదని చెప్పి యూరియా కావాలంటే గులుకలు మందు, పురుగు మందులు కొనాలని లింకు పెట్టి రైతులకు చెప్పడంతో వారు యూరియా దొరుకుతలేదని ప్రభుత్వ రైతు సహాయ సహకార కేంద్రంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తూ వారి పాసుబుక్కులు ఆధార్ కార్డులు పెట్టి ఒక రైతుకు మూడు బస్తాలు యూరియా తీసుకొని వెళుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతు గుగులోతు భాను సన్నాఫ్. కంలా ఆవేదన వ్యక్తం చేశారు.మేము ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తే ఈరోజు పెట్టుబడుల కోసం డబ్బులు పెట్టి తిరిగిన యూరియా దొరుకు తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యూరియాను ప్రతి షాపులో పురుగు మందు లకు లింకు లేకుండా అమ్మే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల రాస్తారోకోలు ధర్నాలు తప్పని హేచ్చరించారు.

## బారాస పార్టీ కార్యకర్తను పరామర్శించిన బాన్సువాడ పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మెన్ షేక్ జుబేర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసుర్లబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కేటీఆర్ యువ సేన మండల అధ్యక్షుడు ఆఫ్రోజ్ బైక్ అదుపు తప్పి ప్రమాదం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మాజీ వైస్ చైర్మెన్ నాయకులు నిజామాబాద్ హాస్పిటల్ వెళ్ళి ఆఫ్రోజ్ ను పరమర్శించటం జరిగింది.ఆయనతో పాటు నాయకులు మోచి గణేష్ ,శివ సూరి , గాండ్లా కృష్ణ ,సంజయ్ యాదవ్, తదితరులు, ఉన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం

### పలికిన జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కిజుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.బిచ్కుంద అంబేద్కర్ చౌక్ నుండి అయ్యప్ప స్వామి గుడి వరకు భారీ ర్యాలీ చేపట్టారు.మద్దెల చెరువు - పిట్లం రోడ్, తిమ్మ నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్నుమంత్రి ,ఎమ్మెల్యే ప్రారంభించారు.బిచ్కుంద నుండి డోంగ్లీ వరకు అంచనా వ్యయం 13.20 కోట్ల రూపాయలతో రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం బండాయప్ప ఫంక్షన్ హాల్ లో జరిగిన పబ్లిక్ మీటింగ్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థి దశ నుండే ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులుగా పని చేశారని,కష్ట కాలంలో అండగాఉండిముందుకు నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేసినని ఖార్సైన కాంగ్రెస్నాయకుడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేయడమే గాక,ఆమరణనిరాహార దీక్ష చేసినఉ ద్యమ కారుడని, రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసి ప్రజలతో "తెలంగాణ వెంకన్న" అనిపిలిపించుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు.కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులను చదివిస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అనేక సామాజిక సేవా కార్య క్రమాలు చేస్తున్న మంచి మనసు, మానవత్వం కలిగిన నాయ కుడని తెలిపారు.మంత్రివర్యులుకోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నా రాజకీయ ప్రస్థానంలో తొలి అడుగులు వేస్తున్న సమయంలో నాకు అండగా నిలిచి రాజకీయ సలహాలు, సూచనలు చేస్తూ మార్గదర్శిగా నిలిచారని.వారికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉ ంటానని విశ్వాసం వ్యక్తం చేశారు.జుక్కల్ లో బీటీ రోడ్లు, బ్రిడ్జిలు , ఇతర పనులకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి జుక్కల్నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈరోజు బాన్సువాడ నుండి పిట్లం మీదగా నారాయణ▯ద్వరకుఅప్పటికప్పుడు రోడ్డు మంజూరు చేశారని సంతోషం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉ ండడంతో కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని..ఇదేవిధంగా సహకారం అందిస్తూ..జుక్కల్ నియోజకవర్గంలో రోడ్ల ప్రగతికి బాటలు వేయాలని, అదేవిధంగా అధికారులు బస చేసేందుకు బిచ్కుందలో ఆర్ అండ్ బిఅతిథిగృహాన్నిమంజూరు చేయాలని, నియోజకవర్గ రైతాంగం కోసం 5 సబ్ స్టేషన్లు ఇప్పించాలని మంత్రి కి విజ్ఞప్తి చేశారు..ఇతర శాఖల పనులకు సంబంధించి కూడా ప్రత్యేక చొరవ తీసుకొని వెనకబడిన జుక్కల్ నియోజక వర్గానికి సహకారం అందిస్తూ తోడుగా నిలబడాలని మంత్రి ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కోరారు.ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ , నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి ,డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ,పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితాలో చేర్చాలని అదనపు కలెక్టర్ చందర్ నాయక్‌కు వినతి పత్రం అందజేత

### లాభానా సమాజ్ యువకులు, విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ చందర్ నాయక్ కు లబానా సమాజ్ యువకులు మరియు విద్యార్థులు వినతి పత్రం సమర్పించారు. చెల్లప్ప కమిషన్ నివేదికమతుర లబానా కులాన్ని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా లబానా కమ్యూనిటీ ప్రతినిధులు మాట్లాడుతూ..మతుర లబానా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడానికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను అభ్యర్థించారు. ఈ ప్రక్రియను తక్షణమే ప్రారంభించి వేగవంతం చేయాలని వారు కోరారు.లబానా సమాజానికి పోడు భూములపై హక్కులను మంజూరు చేయాలని వారు కోరారు.లబానా భాష పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో లబానా భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు డిమాండ్ చేశారు. లబానా సమాజానికి ప్రత్యేకత కలిగిన "కిచడా మాస్" మరియు "కృష్ణ జన్మాష్టమి" వంటి పండుగలకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఇంద్రవెల్లి, గాంధారి, పెద్ద కొడపగల్ మండలాల్లో జరిగే లబానా పండుగల సందర్భంగా ఐచ్ఛిక సెలవులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వినతి పత్రాన్ని స్వీకరించి సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేస్తామని సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.

## దళిత నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్లారెడ్డి / సదాశివనగర్



ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన భాజపా మండల పార్టీ అధ్యక్షుడు దళిత నేత పెద్దడ్ల నరసింహులు ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న గృహాన్ని అధికారులు పెద్ద ఎత్తున మోహరించి గృహాన్ని కులగొట్టడం జరిగిన విషయం అందరికీ తెలిసింది. సోమవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ గ్రామాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ఎవరికైనా అన్యాయం జరిగితే తక్షణమే స్పందిస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో ఎన్నో అక్రమ కట్టడాలు ఉన్నా కూడా ఒక దళిత జాతికి చెందిన నర్సింలు రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకనే అధికార పార్టీ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు ఒత్తిడితో ప్రభుత్వ అధికారులు అక్రమంగా ఆయన నివాస గృహాన్ని కూల్చివేశారని ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎంతోమంది ఎన్నో అక్రమాలు చేస్తున్న కూడా వారిని వదిలి కేవలం దళిత నేత అనే కారణంతో అందులో ప్రతిపక్ష భాజపా పార్టీలో ఉన్నాడని కక్షపూర్వకంగానే ఆయన ఇంటిని నేలమట్టం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత జాతికే కాకుండా నియోజకవర్గం లో ఎవరికి అన్యాయం చేసిన ఉకోరుకునే ప్రసక్తి లేదని అలాంటి సమస్యలు తమ దృష్టికి వస్తే ఎంతటికైనా తెగించి బాధ్యత కుటుంబాల పక్షాన పోరాడుతానని అన్నారు. తక్షణమే అధికారులు మల్కాపూర్ గ్రామంలో అక్రమ కట్టడాలను గుర్తించి విచారణ చేపట్టి నరసింహులు చేసిన విధంగానే ఇతరుల అక్రమ కట్టడాలను నెలమట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నరసింహులు కుటుంబానికి 61,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింహులు పటేల్ సాయిలు, డి సి సి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, భూమిగారి రాము, కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు నాగం సురేందర్, శ్రీనివాస్ నాయక్, శ్రవణ్, మాజీ సర్పంచ్ లు రఘువీర్ గౌడ్, అబ్దుల్ అలీ, మల్లారెడ్డి, నాగం రాజయ్యా, వసంతం గంగారెడ్డి, విట్టల్ పాత్తే నారాయణ, దయాకర్, పృథ్వీరాజ్, అరవింద్ గౌడ్, బర్కత్తుల్లా కపిల్ రెడ్డి, రవి, ముధం సాయిలు, రాము తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి






### పి డి ఎ స్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. సురేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి / సదాశివనగర్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఏస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల చదువు పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే టిసి, మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. కనుక స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై మీరే ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది. ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు వారి ధృవపత్రాలను కళాశాలలోనే వదిలివేయటం వలన పై చదువులకు వెళ్లడం లేదు. దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కావున ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల అమలు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మరియు 2005 విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టని అమలు అమలు చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనార్జిని ధ్యేయంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపైన ప్రభుత్వాలు దృష్టి సాధించి ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని వారు అన్నారు. గ్రామాల నుండి పట్టణానికి చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవడం ఇబ్బందిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15% చార్జీలు పెంచడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పోషక ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు పైన పేర్కొన్న డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సీఎం క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకులు సాయికుమార్, శ్రీకాంత్, రాజేష్, మమత, కావ్య, లావణ్య ,మౌనిక, నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
08-07-2025


# పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు..

## ముఖ్య అతిథి ఎఫ్ఆర్ఓ హేమచందన

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని పీ.ఎం. ఉన్నత పాఠశాలలో సోమవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పర్యావరణ సమస్యలు, సుస్థిర వ్యవసాయం, జీవ వైవిధ్యం వంటి అంశాలపై గాంధారి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమచందన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ అడవులను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. సహజ వనరులను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం, పర్యా వరణ సమతుల్యతను కాపాడటం వంటి చర్యలు తీస ుకోవాలని సూచించారు. భూమిపై జీవించడానికి, ఆరోగ్య కరమైన జీవితాన్ని గడపడానికి పర్యావరణం ఎంతో అవ సరమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అడవుల ప్రాముఖ్యతను వివ రించిన ఎఫ్.ఆర్.ఓ. హేమచందనను శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగా వెంక టేశ్వర్ గౌడ్, ఉపాధ్యాయులు రాజపండిట్,మల్లేష్, శంకర్ గౌడ్,బాల్ రెడ్డి, శరణ్య శ్రీదేవి, వనజ పాల్గొన్నారు.

## బోర్లాంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బొర్లం గ్రామంలో సోమవారం నాడు మహాజననేత పద్మశ్రీ మందకృష్ణా మాదిగ ఆదేశాల మేరకు జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బొర్లం గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎర్రోళ్ల సాయిలు(నెంబర్)జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల బాలు, జోగోల్ల మోహన్, ఎర్రోళ్ల గంగారాం, నింగమొల్ల గంగారాం, జోగోల్ల రాములు, గంగారం, ఎర్రోళ్ల బాలయ్య, ఎర్రోళ్ల సాయిలు, ఎర్రోళ్ల రాములు, గడ్డి మహేష్, గడ్డి కృష్ణా, ఎర్రోళ్ల గంగారం, జోగోల్ల కళ్యాణ్, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లలో ఘనంగా మొహర్రం పండుగ...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో కులమతాల కతీతంగా ఘనంగా పీర్ల పండుగను బాజాభజంత్రీలు డబ్బులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బోర్లం కాశీందుల సవారి ఘనంగా నిర్వహించడం జరిగింది.దస్తగిరిదర్గా వద్ద బోర్లం మాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్రెడ్డి కుమారుడు మాస్టర్ పెద్దపట్లోల నిశాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి దస్తగిర్లకు చాదర్ ,సేర,జండా బట్టను కప్పి తమ మొక్కులు తీర్చు కోవడం జరిగింది. సాయంత్రం దూది పీర్ల సవారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది తర్వాత జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రజలందరూ సుఖశాంతులతో పాడి పంటలు సమృ ద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపెద్దపట్లోళ్లవెంకటరామిరెడ్డి, దేవేందర్ రెడ్డి ,నిశాంత్ రెడ్డి, మజీద్ కమిటీ మాజీ సదర్స్ షేక్ మహబూబ్, దడిగే హైమద్, సయ్యద్ మంజూర్, గుజ్జరి రంజిత్ కుమార్,కాదిరెడ్డి,చిన్ను,బడేకాశిరాం ,ఫకీర్ మౌలానా, ఫకీర్ సైలని, ఫకీర్ సలీం, ఫకీర్ ఇల్లు, మమ్మాయి చిన్న కాశిరాం, గ్రామ ప్రజలు,పాల్గొనడం జరిగింది.

## బోర్లం గ్రామంలో ఘనంగా అన్ని పీర్ల సవారి మొహరం పండగ...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో సోమవారం నాడు కులమతాలకతీతంగా మొహరం పండుగలు ఘనంగా జరుపుకున్నారు అన్ని పీర్ల సవారి పండగలు గ్రామ ప్రజలం దరూ భాజా భజన్త్రీలతో పీర్ల ఊరేగింపులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కాసిం దుల మౌలాలిపీర్లకు తమ మొక్కులు తీరాలని బెల్లము, చెక్కరి, టెంకాయలు కొట్టి, మొక్కులు చెల్లించుకుని పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు ,పాల్గొన్నారు.

## నేరడలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల పరిధిలో నేరడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు చిర్ర ఉ పేందర్ గ్రామ అధ్యక్షుడు, కోట శంకర్ లు హాజరై మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరం పూర్తయిన మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు శుభ సందర్భంగా మాదిగ జాతి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించిన ఈ ఉద్యమం రథసారథి పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యం శ్రీ మందకృష్ణ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరిగిన పోరాటాలు నిర్వహించి జాతి కోసం అహర్నిశలు కష్టపడి ఎస్సి రిజర్వేషన్ కోసం ఢిల్లీ పెద్దల పునాదులు కదిలించి వర్గీకరణ తెచ్చిందని నాయకుడు మన మందకృష్ణ మాదిగ అన్నారు అలాంటి గొప్ప నాయకుడిని ఎన్నంటూ ఉండి మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఆయన ఆశయాలను సిద్ధాంతాలను పాటించాలని వారు కోరారు. అలాంటి గొప్ప నాయకుడు మన కులంలో ఉండడం మనం మాదిగ జాతి పూర్వ జన్మస్థాకృతం అని తెలిపారు యావిర్భవం దినోత్సవని జరుపుకోవడానికి నూతనంగా నిర్మించిన ఎమ్మార్పీఎస్ గద్దె గ్రామ అధ్యక్షుడు కోట శంకర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ్యులు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ అనంతరం సీనియర్ నాయకులు కోటా రవి చేతుల మీదుగా ఈ జెండా ఆవిష్కరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి రవీందర్ కోట రవి, పెరిక నందు, ఏజోబు శంకర్, కోట శివాజీ, కనకపుడి శంకర్, కిన్నెర నాగయ్య, గుండెపోగు నరేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు అన్నే పోగు సురేష్, ప్రసార కమిటీ సభ్యులు పెరిక ప్రవీణ్, కనకపుడి సురేష్ ఏర్పుల ప్రశాంత్, కనకపుడి శివకృష్ణ, కనకపుడి శంకర్ గుండెపోగు ప్రభాకర్, గుండెపోగు మురళి కోట వీరయ్య, ఏసి పోగు రాంబాబు, కన్నెగంటి ముత్తయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండపర్తి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని మండల ఏఐకేఎస్ మండలకమిటీ సమావేశం దొబ్బల వెంగళరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొండవర్తి గోవిందరావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం కార్పొరేట్ అనుకూల కార్మి, కర్షక వ్యతిరేక ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎన్నికలకు ముందు మూడు వ్యవసా నల్లచట్టాలపై తప్పుతెలుసుకున్నామని వాటిని రద్దుచేస్తామన్న మోడీ ఇంత వరకు వాటిని రదు చేయలేదన్నారు. వందేళ్లు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి తీసుకురావడంలో మోడీ అంతర్యం ఏమిటో అర్థమవుతుందన్నారు.సమగ్ర ఖర్చుల ప్రాతిపాదిక రైతులు పండించే వంటలన్నింటికీ కనీస మద్దతు ధర నిర్ణయించాలని స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో గతంలో కార్మికులు పోరాడి సాధించుకన్న 44 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా నాయకులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి,మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి, వ్యాకన జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కొండవర్తి బాలాజీ, సారిక వెంకటనర్సయ్య, బొడ్డు కొండలరావు, సింగారవు రామలింగం, అనిల్, శ్రీను, పుల్లయ్య, రాంబాబు, కన్నెబోయిన నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో గ్రామ అధ్యక్షుడు గుండ్ల ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు.సందర్భంగా ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక చిన్న గ్రామంలో అయినా ఇదుముడి నుండి ప్రారంభమై ఎన్నో రాష్ట్రాలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడుస్తోంది, ఉద్యమ ఫలితం భాగంగానే పద్మశ్రీ అవార్డు ను భారత ప్రభుత్వం ప్రకటించినదని ఈ రోజుల్లో మన జాతి మాదిగ అనే చెప్పుకునే స్థాయికి వచ్చామంటే మంద కృష్ణమాదిగ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు.. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపుల ద్వారా త్వరలో ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ వస్తే మన జాతి బిడ్డలకు ఉద్యోగాలు రానున్నాయని , అలాగే ఆరోగ్యశ్రీ , పెన్షన్ పోరాటం అలాగే ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కృష్ణ మాదిగ ఫలితమే అమలు చేస్తున్నారని అన్నారు.గ్రామ కమిటీ సభ్యులు గుండ్ల వెంకటేశ్వర్లు, గుండ్ల నాగరాజ్ , దారెలి నాగరాజ్ , దారెలి రామారావు, గుండ్ల ప్రభుదాస్, జొన్నలగడ్డ పల్లారావు,గుండ్ల విజయ్ శేఖర్, దగ్గుపాటి తిరపతి రావు, బందరుపల్లి మురళి, గుండ్ల మహేశ్, గుండ్ల రాజు , కుక్కల గోపి, గంగదరి ప్రసన, దారెలి గోపాల్ రావు , దారెల్లి శ్రీను,దారెల్లి ఆనందరావు, అన్నేపోగు వేణు, పాము అరుణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్..




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి బిచ్కుంద పర్యటన సందర్భంగా బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో లేని శ్రద్ధ అరెస్ట్ చేయడంలో ఉందనీ, మీరిచ్చిన దొంగ హామీలు అమలు చేసేవరకు బీజేపీ పార్టీ పోరాడుతుందన్నారు. హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు కచ్చితంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తు, నిలదీస్తూ, అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీలు జాదోవ్ పండరి, ముత్యం పీరాజీ, ఉపాధ్యక్షులు కమ్మరి గంగాధర్, గణపతి, అడికే రాజు పటేల్, మొగులుగొండ, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశాయ్, ధన్నూర్ విట్టల్, బుడల గంగరాజ్, ముందస్తు అరెస్ట్ చేసి బిచ్కుంద పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

## బాన్సువాడ నుండి జహీరా సంఘంకు ఆర్టీసీ విహారయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ ఆర్టీసీ డిపో నుండి జర్హా సంగం మహా దేవుని దర్శనం, నర్సింహాస్వామి దర్శనం, గానుగాపురం దత్తాత్రేయుని దర్శనం, అనంతరం తిరుగు ప్రయాణం బాన్సాడ కు..స్పెషల్ తీర్థయాత్రకు డీలక్స్ బస్సు తేది 10-07-2025గురువారంబాన్సాడ నుండి ఉదయం 06-00 గంటలకు బస్సు బయలు రాత్రి 12-00 గంటలకు బాన్సాడ కు చేరును.టికెట్ ధర పెద్దలకు %=o%. 1300-00పిల్లలకు650-00.టికెట్స్ కొరకు కె. గోపికృష్ణ, ఫోన్ 9063408477 సంప్రదించండి అని బాన్సువాడ ఆర్టిసి డిపో మేనేజర్ ఆర్. సరితా దేవి సోమవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## లబానా సంస్కృతికి సేవ గాయకుడు కేతవత్ రవీందర్‌కు లబానా సమాజ్ ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని వెంకటాపూర్ తాండలో సోమవారం రోజు జగదాంబ మాత గుడిలో లబానా సమాజ్ నాయకులు, గాయకుడు కేతవత్ రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. గోర్ బంజారా సామాజిక వర్గానికి చెందిన రవీందర్, లబానా సమాజ్ కోసం ఒక ప్రత్యేక గీతాన్ని రూపొందించినందుకు గాను ఈ సన్మానం జరిగిందని లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా లబానా రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ మాట్లా డుతూ.కేతవత్ రవీందర్ లబానా సమాజంపై ప్రత్యేక పాటను రూపొందించినందుకు. ఈ పాట వాహన చోదకులలో కూడా ఆనందాన్ని నింపుతోందని నాయకులు ప్రశంసించారు.లబానా సంస్కృతి, సంప్రదాయాలు, సామెతలపై మరిన్ని మంచి గీతాలను, పాటలను రవీందర్ తీసుకు రావాలని నాయకులు ఆకాంక్షించారు. రవీందర్ చేస్తున్న కృషికి లబానా సమాజంలోని వివిధ తాండాల ప్రజలు ఆర్థికంగా సహకరిస్తే, లబానా సంస్కృతిని పాటల రూపంలో మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని పిలుపునిచ్చారు "మారో నంగార జాగో లబానా" (మరో నంగరా మోగించి లబానాను మేల్కొలపండి) అనే నినాదంతో రవీందర్‌ను అభినందించారు.ఈ కార్య క్రమంలో తాన్ సింగ్ నాయక్, రాత్తిరామ్ నాయక్, జగదీష్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ఉదల్ సింగ్, దేవుసింగ్, వెంకట్రాం, చద్మాల్ మరియు గురజాల తాండ, బీర్మల్ తాండ, నేరల్ తాండల నుండి వందలాది మంది లబానా నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ చిన్నారులకు కుర్చీలు, గోడ గడియారం బ్యాడ్బాల్ ఉచితంగా పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని 15 వ వార్డు అంగన్వాడి మూడవ సెంటర్లో మాజీ వార్డు సభ్యుడు షేక్ అక్బర్ తన వంతు సహకారంగా అంగన్వాడి పిల్లలకు కుర్చీలు,గోడ,గడియారం,బ్యాట్ బాల్ ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా వచ్చే పిల్లలు ఉత్సాహంగా వచ్చేవిధంగా ఆటవస్తువులు, కూర్చోడానికి కుర్చీలు అందజేశానని పిల్లల ప్రారంభ విద్య ఇక్కడి నుండే మొదలవుతుందని కాబట్టి వారికి అంగన్ వాడి సెంటర్ కు వచ్చే విధంగా అలవాటు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ నిర్వాహకులు,పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-07-2025)1234_times of varha main (13-2).qxd 7/8/2025 9:27 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 08-07-2025


# పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ సిబ్బందికి స్కిల్స్ డెవలప్మెంట్ శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసన కార్యక్రమాలు, భవిష్యత్తులో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళా సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తల పై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తెలుసుకోవలసిన నూతన స్కిల్స్, టెక్నిక్స్, జాగ్రత్తలు, మహిళలకు తమపై తమకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి కావలసిన శిక్షణ గురించి అవగాహన శిక్షణను ఇచ్చారు. ప్రతి మహిళా సిబ్బంది తప్పకుండా డ్రైవింగ్, స్విమ్మింగ్ నేర్చుకోవడం, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా అన్ని రకాల మెలకువలను నేర్చుకొని తర్ఫీదు పొందే విధంగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ మహిళల నిరసన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రతి మహిళా సిబ్బంది ఏవిధంగా తమ విధులు నిర్వహించాలో, ఏ విధంగా ఆ మహిళలను తరలించాలో వీటి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, స్కిల్స్, టెక్నిక్స్ కోసం ప్రతి ఒక్కరికి ఈ శిక్షణ కాలంలో నేర్పించడం జరుగుతుందని, ఈ శిక్షణను ప్రతి మహిళా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ వారం రోజులపాటు ఉంటుందని, కొత్త రకాల పద్ధతులను తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణను ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులచే రెజ్లింగ్, జూడో లలో జాతీయ స్థాయి మెడల్స్ అందుకున్న అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (ఏ ఆర్ ) రామ చంద్రరావు, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, శేఖర్ బాబు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న రెజ్లింగ్ క్రీడాకారిని సంతోషి (రుద్రూర్ హై స్కూల్), జూడో క్రీడాకారిణి అనిత (గుండారం జెడ్పిహెచ్ఎస్ స్కూల్), రజని (దేగం జడ్పిహెచ్ఎస్ స్కూల్) తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో వాహనాల తనిఖీ

### డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేనివారికి జరిమానా..ఏఎస్ఐ ప్రకాష్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని మహాదేవ్ పల్లిలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్,ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) ప్రకాష్ మాట్లాడుతూ.రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకతను ఆయన చెప్పారు. వాహనదారుల వద్ద పాత పెనాల్టీ చలాన్‌లు ఏమైనా ఉన్నాయో లేదో తనిఖీ చేసి అక్కడికక్కడే కట్టించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించామని తెలిపారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మత్కేపల్లి నామవర గ్రామంలో ఘనంగా జన్మదినం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్రా ఉపేందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దర్శ బాల కృష్ణ ,నామవరం గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా పల్లి మధు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల నాగుల మీరా, నామవరం గ్రామ సర్పంచ్ తిరుపత కొండలరావు, నామవరం గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కంచన్ కోటేశ్వరరావు, సీనియర్ తిరుపతి రామ్మూర్తి, తిరుపతి చలమయ్య, జిల్లపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కొండ్రు ప్రభు దాస్, బిజెపి మండల నాయకులు నరసింహ శెట్టి కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు బొల్ల కొండ రామారావు ,వల్లమల రామారావు ,సంపంగుల జయరాజు , విజయ్ కుమార్, నిఖిల్, ఆనందు, కోటేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బసవాపురం గ్రామ వీధుల్లో పీర్ల ఊరేగింపు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం బసవాపురం గ్రామంలో త్యాగానికి ప్రతీక అయినా మొహరం 10 రోజు సందర్భంగా గ్రామంలోని వీధుల్లో పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మతసామరస్యానికి గుర్తుగా గ్రామంలోని హిందువులు కూడా ఊరేగుతున్న పీరియలకు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్ధన నిర్వహించారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగుల వంచ దేవాలయంలో పూజారిగా పనిచేసే యోగేంద్ర చార్యులుని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

వ్యవసాయ శాఖ వారిచే ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు పాతర్లపాడు గ్రామం చింతకాని క్లస్టర్ చింతకాని మండలం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మధిరఏడిఏ విజయ్ చంద్ర మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని పంటకు మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. ఎన్జీవోమారయ్య మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు ,వర్మీ కంపోస్ట్, గోమూత్రం , పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం ఆధారిత శీఘ్రకరకాలు వాడాలని చెప్పినారు.మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస మాట్లాడుతూ వరి పంట కాకుండా కూరగాయల పంటలను పండించే రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ, కల్యాణి , రైతు సోదరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌కు సిపిఐ సత్కారం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన టీ.కరుణాకర్ రెడ్డి ని సిపిఐ చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,సిపిఐ జిల్లా నాయకులు పావులూరి మల్లిఖర్జునరావు ,పగిడిపల్లి ఏసు ,కూచిపూడి రవి, సింగారపు సత్యనారాయణ, సిపిఐ మండల నాయకులు మార్గం శ్రీనివాసరావు, దొబ్బల వెంగళరావు, పదిలం వెంకటనరసయ్య, కన్నెబోయిన నరసింహారావు ,కొల్లి రవి, గోగుల ఆదినారాయణ, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజులు వెంటనే విడుదల చేయాలి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




బెస్ట్ అవైలబుల్ స్కీమ్ స్కూల్స్ చదువుతున్న పిల్లలా స్కూల్ ఫీజు పెండింగ్లో ఉన్నందువల్ల ఖమ్మం స్కూల్ ల యాజమాన్యాలు విద్యార్థులను బకాయి లో ఉన్న ఫీజులు చెల్లించే వరకు విద్యార్థులను స్కూల్ కి అనుమతించట్లేదు అని విద్యార్థులు ఖమ్మం జిల్లా స్వేరోస్ కి వారు తెలియజేయగా స్వేరోస్ కలెక్టర్ ని కలిసి ఈ విషయాన్ని విన్నపించడం జరిగినది .ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని స్కూలు యాజమాన్యంతో మాట్లాడమని ఎస్సీ కార్పొరేషన్ డిడి కాస్తాల సత్యనారాయణని పంపించడం జరిగినది డిడి స్కూల్లో యాజమాన్యంతో మాట్లాడటం జరిగినది. ఇట్టి విషయంపై మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ తక్షణమే పెండింగ్లో ఉన్న స్కూల్ ఫీజులు చెల్లించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడమని ప్రభుత్వాన్ని విన్నపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్వేరోస్ టీం సభ్యులు రవి కుమార్, రాజేష్ ,ముస్తఫా, నవీన్ ,సురేష్ మొదలగున వారు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని బోధన్-నిజామాబాదు ప్రధాన రహదారిపై దూపల్లి గేటు వద్ద కారు,టీవీఎస్ మోపెడ్ లకు జరిగిన రోడ్డు ప్రమాదంలో రెంజల్ మండలం బాగేపల్లి గ్రామానికి చెందిన వాద్నాల రాములు (55) మృతి చెందగా,అతని భార్య తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన సోమవారం దూపల్లి గేటు మూల మలుపు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,రాములు తన టీవీఎస్ మోపెడ్‌పై భార్యతో కలిసి నిజామాబాద్ నుండి రెంజల్ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో బోధన్ నుండి నిజామాబాద్ వైపు వేగంగా వస్తున్న కారు వారి మోపెడ్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాములు అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి బోధన్ మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై రమ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి యత్నంలో జిల్లా పిడిఎస్యు నాయకుల అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న 7500 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ బంజారాహిల్స్ లో పిడిఎస్యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ ముట్టడి యత్నంలో భాగంగా పిడిఎస్యూ నాయకులు పోలీస్ ల తోపులాట జరిగింది. అనంతరం అరెస్ట్ చేసి జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వనికి రేవంత్ ప్రభుత్వానికి తేడా లేదని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకం మీద ఆధారపడి చదువుతున్న విద్యార్థులకు కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, బోధన్ డివిజన్ నాయకులు సాయినాథ్, జిల్లా నాయకులు హుస్సేన్, నగర నాయకులు సాయికిరణ్ లను అరెస్ట్ చేశారు.



# జీవో నెం.282 అమలును నిలిపివేయాలి

### కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 282ను నిరసిస్తూ, ఆ జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ధర్నా చౌక్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం. సుధాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు జి. భూమయ్య మాట్లాడుతూ జులై 5న రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్ చట్టంలో సవరణ పేరుతో జీవో నెం:282 ను విడుదల చేసిందన్నారు. వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతో, కార్మికులతో రోజుకు 10 గంటలు పనిచేయించుకోవచ్చని, వారానికి 48 గంటలు మించకూడదని, అది దాటితే ఓటి చెల్లించాలని ఈ జీవోలో పేర్కొన్నదన్నారు. అయితే ఈ జీవోలో అస్పష్టత, సందేహాలు ఉన్నాయన్నారు. కార్మికులతో, కార్మిక సంఘాలతో చర్చించకుండా తీసుకువచ్చిన ఈ జీవోను వ్యతిరేకిస్తున్నామని, వెంటనే జీవో నెంబర్ 282 అమలును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పని గంటల పెంపు విషయంలో, మోడీ ప్రభుత్వ విధానాన్నే, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే అనధికారికంగా 10 గంటల చొప్పున పనిచేయిస్తున్న యాజమాన్యాలు, ఈ జీవో కారణంగా చూపి, మరింత శ్రమదోపిడీకి పాల్పడతాయన్నారు. మల్టీ నేషనల్, అతి పెద్ద షాపింగ్ మాల్స్ లో సెక్యూరిటీ గార్డులు, సేల్స్ పర్సన్స్, ఇతర సిబ్బంది రోజంతా నిలబడే పనిచేస్తున్నారన్నారు. వీరి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. కార్మికులకు అందుతున్న సౌకర్యాలు వేతనాలపై కార్మిక శాఖ వద్ద నివేదికలు ఉన్నాయా అని ప్రశ్నించారు. జీవోలో పనిగంటలను పెంచుతూ మాత్రమే పేర్కొన్నారనీ, కానీ, కార్మికుల ఉద్యోగ భద్రత, ఆరోగ్య, జీవన భద్రత, తగిన వేతనాలపై స్పష్టత లేదన్నారు. జీవోలో వారి కనీస వేతనం ఎంతో ప్రకటించాలన్నారు. అస్పష్టమైన జీవోవల్ల వాణిజ్య సంస్థలు, యాజమాన్యాలు లాభం పొందుతాయి కానీ, అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదన్నారు. పైగా మరింత శ్రమదోపిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కార్మిక శాఖ జీవోను అభయన్స్ లో పెట్టి కార్మిక సంఘాలతో చర్చ జరపాలని, అప్పటివరకు జీవో అమలును ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సాయన్న, రాములు, రవి, ఇమ్రాన్ అలీ, ప్రసాద్, కిరణ్, సురేష్, నవీన్, గంగాధర్, లక్ష్మీ, నరసయ్య, గంగారం తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
08-07-2025



# 10 సం. ముందు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్‌దే

**మళ్ళీ కాంగ్రెస్ పార్టీనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తుంది**

**టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని వారిని మోసం చేసిందని**

**' కేటీఆర్.... వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు'**

**రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / వేల్పూర్



వేల్పూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న గోదావరి ఇల్లు పనులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, ఎన్నికల కంటే ముందు రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు ఇల్లు లేని పేదల బాధలు విన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగానే వేల్పూర్ మండలంలో గోదావరి తమకు సొంత ఇల్లు ఉండాలని కలను నెరవేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. పేదలకు సొంత ఇల్లు ఉండాలనే కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందించడమే కాకుండా ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతమయ్యే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తమ తమ ప్రాంతాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం అయ్యేవిధంగా వారికి సహాయం అందించాలని ఆయన తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రక్రియలో ఎక్కడ కూడా పార్టీ బేధాలు, తమ మన బేధాలు చూడటం లేదని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని వారిని మోసం చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని, 10 సంవత్సరాల కంటే ముందు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, ఇప్పుడు కూడా మళ్ళీ కాంగ్రెస్ పార్టీనే ప్రతి గ్రామంలో పేద వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందని ఆయన అన్నారు. 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ మాట్లాడుతున్నాడని, హైదరాబాద్ లో ఉంటూ డ్రగ్స్ వ్యవహారంలో ఉంటే గ్రామాలలో జరిగే అభివృద్ధి ఏమి తెలియదని, కావున కేటీఆర్ గ్రామాలలో తిరగాలని సూచిస్తూ ముఖ్యమంత్రి పై అవక్కులు చెవక్కులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రమణ, రాజేందర్, రాజేశ్వర్, లావణ్య, లహరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను చదివించాలి-రాజశేఖర్ మాదిగ

**సామాజిక న్యాయ సాధకుడు మంద కృష్ణ మాదిగ-మాజీ సాల్మన్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



నేడు అన్ని రంగాలలో సంక్షేమ పథకాలు అందరికీ సక్రమంగా అందుతున్నాయంటే కేవలం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామశాఖ అధ్యక్షుడు తోటపల్లి రాజశేఖర్ మాదిగ అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవంతో పాటు 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట స్ఫూర్తిని జ్ఞాపకం చేసుకుంటూ కలకోట బస్టాండ్ లో సోమవారం ఉదయం గ్రామ పెద్దలతో కలిసి ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమన్యాయం కోసం సుదీర్ఘ కాలం శాంతియుతంగా అలుపెరగని పోరాటం చేసిన సమన్యాయ ఉద్యమ పోరాట నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయన అన్నారు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సామాజిక న్యాయం కోసం జరిగిన సుదీర్ఘ రిజర్వేషన్ పోరాట ఉద్యమానికి సంఘీభావం తెలిపిన వివిధ సామాజిక వర్గాల నుంచి ఏడుగురు సభ్యులను నాయకులు ఘనంగా సన్మానించారు, సీనియర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు తోటపల్లి సాల్మన్ (అలియాస్ మాజీ) మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆశయానికి అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలను పొందాలంటే గ్రామస్థాయిలో తల్లిదండ్రులు వారి పిల్లలను కష్టపడి చదివించాలని, తద్వారా మాత్రమే విద్యా ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందతారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాసరావు, బరుగుల వెంకటేశ్వరరావు,యంగల సుందర రావు,తోటపల్లి కోటయ్య,యంగల కనకయ్య,తోటపల్లి దావీదు, యంగల ముక్కంటి, మోదుగు పేతురు, షేక్ అబ్బాస్, చావా రామయ్య, కొత్తగుండ్ల పురుషోత్తం, ఇటికాల నాగభూషణం,అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు బరుగుల వెంకమ్మ, యంగల లింగయ్య,యంగల వెంకయ్య, యంగల బాలయ్య, తోటపల్లి కృష్ణ,యంగల విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ మద్దతు

**పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ అన్నారు. నిజామాబాద్ నగరం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎంసిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యుడు పెద్ది సూరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు 100 సంవత్సరాల నుంచి అనేక రకాల పోరాటాలు, అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ల నే నల్ల చట్టాలు తెచ్చి వాటినీ అమలు చేస్తూ కార్మిక కర్షక ప్రజల హక్కులను హరిస్తూ కార్పొరేట్ శక్తులకు కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను దేశ ప్రజలంతా వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు సకలజనులందరూ ఐక్యంతో పాల్గొని జయప్రదం చేయడం కోసం కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథ్ సిఫారసుల ప్రకారం రైతుల పంటకు మద్దతు చెల్లింపు చట్టం చేసి అమలు జరపాలని, ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు, రెండు నెలలు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రవేట్ యూనివర్సిటీలో పై కొరడా గులిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని సరైన పద్ధతిలో పరిపాలన కొనసాగించాలన్నారు. లేని పక్షంలో ఐక్య ఉద్యమాలతో ముందుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్య, పానుగంటి నరసయ్య, మాడిశెట్టి అరుణ్ కుమార్, మాదం తిరుపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ రాజేష్ నాయక్, పెదసూరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు

టైమ్స్ అఫ్ వార్త నిజామాబాద్ సిటీ



పద్మశ్రీ అవార్డు గ్రహీత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాదిగల ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగకు మాదిగ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు నాంపల్లి, సిల్మల సురేష్ ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదులో డ్రీమ్ ల్యాండ్ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజును పురస్కరించుకొని మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాంపల్లి, సిలుమల సురేష్ మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఒప్పించి ఈ దేశంలో వర్గీకరణ సాధించి, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అమలు చట్టభద్దతకు కృషి చేసిన మందకృష్ణ మాదిగ కు యావత్తు మాదిగ జాతి రుణపడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు సందీప్, సోంనాథ్ పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీకి గుత్ప జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి ఐశ్వర్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బాసరలోని త్రిబుల్ ఐటీ కి గుత్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఐశ్వర్య ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ద్రుపతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఐటీ లో విజయవంతంగా ఇంటర్, బి. టెక్ పూర్తి చేసి మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే త్రిబుల్ ఐటీ సెలక్షన్ కోసం 4% మార్కులను అదనంగా జోడిస్తారని, ఇది మంచి అవకాశమని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో త్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఐశ్వర్యను, తండ్రి దావుజుని శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ఆలూర్ మండల ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, ఉపాధ్యాయులు గిరిరాజు, శ్రీనివాస్, నరేష్ కుమార్, సుధాకర్, సంగమేశ్వర్, సుజాత, సి అర్ పి గంగాధర్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 126 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త- నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు, 9న గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల వర్గీకరణ కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు**

**ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మాదిగల వర్గీకరణ కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నగర కమిటీ అధ్యక్షుడు మల్లమారి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నూడా చైర్మన్ కేశ వేణు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్ల సాధన కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాదిగ మరియు మాదిగ ఉప కులాల, ప్రజలకు, సమాజానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాదిగలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల కోసం చేసిన పోరాటాలను గత బిఆర్ఎస్ పాలకులు పూర్తిగా విస్మరించారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి చిత్తశుద్ధిగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుందని అన్నారు. అందులో భాగంగానే మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గ నాయకులకు మంత్రివర్గంలో రాజకీయ ప్రాధాన్యత కల్పించి మాదిగలను అక్కున చేర్చుకున్నారని అన్నారు. సామాజిక ఫలాలు అణగారిన వర్గాలకు అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం అని అన్నారు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పార్థసారథి, కొండపాక రాజేష్, మల్యాల గోవర్ధన్, కృష్ణ, తదితరులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎంఆర్పీఎస్ నాయకులు జిల్లా అధ్యక్షుడు గుండారం మోహన్, టౌన్ అధ్యక్షుడు నల్లమల సుధాకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సినిమాల పోసాని, జిల్లా జనరల్ సెక్రెటరీ సామెల్, టౌన్ యువసేన అధ్యక్షుడు చిరు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కవిత, గంగామణి సాయికుమార్, రాష్ట్ర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు సలేంద్ర బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.



TIMES OF VARTHA (08-07-2025)1234_times of varha main (13-2).qxd 7/8/2025 9:27 AM Page 6



# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### పిడిఎస్యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్. అనిల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగులో ఉన్న సుమారు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులనే, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం బాధాకరమన్నారు. వేల కోట్ల రూపాయల ఫీజులు బకాయిలతో ఇబ్బందులు పడుతున్న యాజమాన్యాలు, విద్యార్థుల వద్ద ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. ఫీజులు కట్టలేని విద్యార్థులు, సర్టిఫికెట్లు అందక పైచదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతను తెలియజేస్తున్నాయని ఆరోపించారు. విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోవైపు గురుకులాలు, కేజీబీవీలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా, ఫీజుల దోపిడికీ పాల్పడుతున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పుస్తకాల పంపిణీ ఇంకా పూర్తి కాలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ 200 కోట్లు ఫీజు




బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. అన్ని గురుకులాలు, కేజీబీవీలకు సొంత భవనాలు, ప్రభుత్వ స్కూళ్లల్లో టాయిలెట్స్, స్వచ్ఛమైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎం. నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల డిమాండుకు అనుగుణంగా సీట్లను పెంచాలన్నారు. సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ఇవ్వాలని, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు సృజన్, నిశాంత్, మహేందర్, చరణ్, ప్రమోద్, స్వరాజ్, సిద్ధార్థ్, పల్లవి, రాజశ్రీ, రమ, విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతబడి అనుమానం..

### ఒకే కుటుంబంలో ఐదుగురు సజీవ దహనం

పాట్నా : బీహార్‌లో ఓ కుగ్రామంలో చేతబడి మూఢనమ్మకం చివరికి ఓ నిండు కుటుంబాన్ని అగ్నికి ఆహుతి చేసింది. ఐదుగురు కుటుంబ సభ్యులు సజీవ దహనం అయ్యారు. పూర్ణియా జిల్లాలోని టెట్గామా గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుందని పోలీసు వర్గాలు సోమవారం తెలిపాయి. కుటుంబం వారు చేతబడులకు దిగుతున్నారని, పలువురిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని అనుమానం పెనుభూతం అయింది. ఆదివారం రాత్రి ఊరంతా నిద్రిస్తున్నప్పుడు 50 మందితో కూడిన మూక సీతాదేవీ అనే మహిళ ఇంటిపై దాడికి దిగింది. ఆమె, కుటుంబ సభ్యులు మంత్రాలకు చేతబడులకు దిగుతున్నారని పేర్కొంటూ ఇంట్లోకి దూరి, అందరిని ముందుగా చితకబాదారు. సీతాదేవి కొడుకు 16 సంవత్సరాల సోను కుమార్ ఏదో విధంగా వారి బారిన పడకుండా తప్పించుకుని బయటపడ్డాడు. బడితెలు పట్టుకుని వచ్చిన వారు ఇంటిలోని వారిపై పెట్రోలు పోసి తగులబెట్టారు. కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. గాలింపు తరువాత శవాలను కనుగొన్నారు. గ్రామంలో ఓ ఇంట్లో వ్యక్తులు అనుమానాస్పద రీతిలో చనిపోతూ ఉండటంతో సీతాదేవీ కుటుంబమే చేతబడులకు దిగిందని నమ్మి గుంపు దారుణానికి పాల్పడిందని పోలీసు వర్గాలు తెలిపాయి.



## పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



మధ్య వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుంచి 27 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. వివిధ ఫిర్యాదులకు సంబందించిన 27 ఫిర్యాదులను స్వీకరించారు.

## కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

### జేఏసీ జిల్లా ఇంచార్జ్ మహిపాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యారంగ సమస్యలపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ ఇన్చార్జ్ మహిపాల్ తెల్పునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రం లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై బడి బాటకు విద్యార్థులు రావాలంటే ఫ్రీ బస్సు వేయాలని, ప్రభుత్వ స్కూల్స్ అన్నింటికీ రఆర్టీసీ బస్సులను కేటాయించాలని, విద్యార్థులను స్కూల్స్ కు తరలించాలనీ డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ధర్న కార్యక్రమాన్ని భారీ ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డిమాండ్ ను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలలోకి తీసుకెళ్లాలని జేఏసీ జిల్లా ఇంచార్జ్ మహిపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాగర్, ప్రశాంత్, రాజేశ్వర్, లింగ స్వామి, గోపి పాల్గొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

## హైదరాబాద్ వాసులు సజీవదహనం

న్యూయార్క్: అమెరికాలోని గ్రీన్ కౌంటీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారును ట్రక్కు ఢీకొట్టడంతో హైదరాబాద్‌కు చెందిన కుటుంబం సజీవదహనమైంది. కారులో మంటలు చెలరేగడంతో నలుగురు సజీవదహనమయ్యారు. మృతులు హైదరాబాద్‌లోని కొంపల్లి వాసులుగా గుర్తించారు. బెజిగం వెంకట్(40), చొలేటి తేజస్విని(36), సిద్దార్థ(09), మృదా(07) వెకేషన్ కోసం అమెరికాకు వెళ్లారు. మూడు సంవత్సరాల క్రితం వెంకట్ ఉద్యోగం నిమిత్తం డాల్లస్ లో ఉంటున్నారు. ఆరు నెలల క్రితం భార్యను అమెరికాకు తీసుకెళ్లాడు. తన తల్లిదండ్రులు పశుపతి నాథ్, గిరిజన కూడా అమెరికాకు తీసుకెళ్లాడు. పిల్లలకు సెలవులు రావడంతో అట్లాంటాలోని తన మామ నాగరాజు ఇంటికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్ లో వచ్చి ట్రక్కు కారును ఢీకొట్టడంతో నలుగురు ఘటనా స్థలంలోనే చనిపోయారు.

# చదువు కో(న)వల్సిందేనా..?

- ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోత
- ప్రైవేటు దోపిడీకి అడ్డుకట్ట వేసే వారేరి..?
- రెట్టింపు ధరలతో యదేచ్ఛగా పుస్తకాల అమ్మకాలు
- అమలు కాని విద్య హక్కు చట్టం
- పర్యవేక్షణ చేయని విద్యాశాఖ 'అధికారులు'






టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తాము ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లు తయారయింది ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల తీరు. అంతా మా ఇష్టం మాకు అడ్డు ఎవరులే అన్న చందంగా తయారైంది. విద్యార్థులు చదువుకోవాల్సింది పోయి చదువును కొనవలసి వస్తుంది. అడ్డగోలుగా ఫీజులు పెంచి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అందిన కాడికి దండుకుంటున్నాయి. విద్యను హక్కుగా కాదు.. వ్యాపారం చేస్తున్నాయి. ఫీజులను అడ్డగోలుగా పెంచేస్తున్న ప్రైవేటు పాఠశాల యజమాన్యాలను ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య, విద్య సంస్థల్లో మౌలిక వసతుల కల్పన కోసం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టం ఎక్కడ అమలు కావడం లేదు. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ పాఠశాలలు ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నాయి. యదేచ్ఛగా పాఠశాలల్లోనె పుస్తకాలు, నోట్ బుక్స్ రెట్టింపు ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒకప్పుడు అడ్డగోలు ఫీజులు యాజమాన్యాలు వసూలు చేస్తే విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులకు అండగా నిలిచేవారు. కానీ ఇప్పుడు విద్యార్థి సంఘాల్లో పోరాటం చేసి పరిష్కారం చూపే నాయకులు కరువయ్యారు. దీంతో ప్రైవేట్ దోపిని ఆదుకునే వారు లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

### విద్యాశాఖ అధికారుల మౌనం వెనక మతలబ్ ఏంటి..?

ప్రైవేట్ పాఠశాల వ్యాపారాన్ని అడ్డుకోవలసిన విద్యాశాఖ అధికారులు మౌనం వహించడం పట్ల సర్వత విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు మరింతగా రెచ్చిపోతున్నాయి. విద్యను అందరికీ సమానంగా అందించాలనే ఉద్దేశంతో రూపొందిన విద్యాహక్కు చట్టం నీరుగారిపోతుంది. పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లను కేటాయించాల్సి ఉంటుంది. ఏ ఒక్క పాఠశాలలో అమలు కావడం లేదు. నిబంధనలకు విరుద్ధమైన అడిగే వారే లేరు. పాఠశాల అభివృద్ధి, సంక్షేమం, క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాల పేరిట యాజమాన్యాలు ఇష్టారితిన ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం కోసమెరుపు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యను వ్యాపారంగా చేసే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం చారిత్రాత్మకం

### మందకృష్ణ మాదిగ కారణజన్ముడు, ఉద్యమాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి :బీపీ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు బిపి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సంవత్సరాన్ని "విజయ వర్గీకరణ సంవత్సరం"గా అభివర్ణించారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల అవిశ్రాంత కృషిని ప్రశంసించారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోని మాదిగ దండోరా ఉద్యమం బడుగు జనాన్ని సమీకరించి, చైతన్యం నింపిన తీరు చరిత్రలో నిలిచిపోతుందని, ఆయన ఉద్యమ విధానం పాఠ్యపుస్తకాల్లో చోటు పొందాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మంద కృష్ణ గారి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బిపి నాయక్ ఎస్సీ సోదర సోదరీమణులు విద్య, ఉపాధి రంగాల్లో వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. చదువు ఒక్కటే సామాజిక స్థితిగతులను మార్చగలదని, తల్లిదండ్రులు పిల్లల ఉన్నత విద్యపై శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి కసరత్తు చేస్తోందని, భారతదేశంలో వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను బిపి నాయక్ గుర్తుచేశారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 08-07-2025
7

# భువనగిరిలో గర్భస్రావాల గుట్టు రట్టు

- గుట్టురట్టు చేసిన ఎస్ఓటీ
- మహిళలకు అబార్షన్లు.
- ప్రభుత్వ నిబంధనలకు పాతర.!
- పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు.
- పాథలాజికల్ ల్యాబ్స్. వివిధ రకాల పరీక్షా కేంద్రాలు
- ఆదివారం అర్ధరాత్రి గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రి పై ఎస్ఓటి పోలీసుల దాడి
- ఇద్దరు మహిళలకు అబార్షన్ చేస్తూ డాక్టర్ శివకుమార్ అరెస్ట్
- ఎస్ఎల్ఎన్ఎస్ ల్యాబ్‌లో రికార్డుల కోసం సోదాలు
- తెర ముందు స్టేషన్ బెయిల్ కోసం రాజకీయ నాయకుల ప్రయత్నాలు తెర వెనుక అధికారగణం?
- ఆలస్యంగా మేల్కొన్న జిల్లా వైద్యాధికారి సిబ్బంది
- విచారణ జరిపి చర్యలు చేపడతామన్న డిఎంహెచ్ఓ మనోహర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ



లింగం నిర్ధారణ పరీక్షలు విభజించిన ల్యాబ్



ఇద్దరు మహిళలకు ఆదివారం రాత్రి నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్ నిర్వహించిన ఆస్పత్రి

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘిస్తూ మిడిమిడి జ్ఞానంతో అర్హత లేని పాథాలజీ ల్యాబ్ లలో లింగ నిర్ధారణలు, అర్హత లేని ప్రైవేట్ ఆస్పత్రులలో నకిలీ డాక్టర్లు అబార్షన్లు చేస్తున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాలు కలకలం సృష్టించాయి. అర్ధరాత్రి అందరూ ఘాడ నిద్రలో ఉన్న సమయాన రాచకొండ ఎస్ఓటి పోలీసులు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి 10 గజాల దూరంలో ఏర్పాటుచేసిన ఎస్ఎల్ఎన్ఎస్ పాథలాజికల్ ల్యాబ్‌లో ఇద్దరు వివాహిత మహిళల లింగ నిర్ధారణ జరిగింది. వారి కనుసన్నలలో గత రెండు సంవత్సరాలుగా గుర్తింపు లేక నిబంధనలను ఉల్లంఘిస్తూ నకిలీ డాక్టర్లు నిర్వహించబడుతున్న గాయత్రి ప్రైవేట్ ఆస్పత్రిలో ఆ ఇద్దరు మహిళల అబార్షన్ నిర్వహిస్తున్న తరుణాన రెడ్ హ్యాండెడ్‌గా రాచకొండ ఎస్ఓటి పోలీసుల ప్రైవేట్ ఆస్పత్రిపై మెరుపు దాడి చేశారు. అబార్షన్ల కోసం వేలాది రూపాయలు ఇచ్చిన ఇద్దరు మహిళలకు అబార్షన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్ శివకుమార్ ను అరెస్ట్ చేసి రాత్రికి రాత్రే టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా మహిళలకు లింగ నిర్ధారణ చేసిన ఎస్ఎల్ఎన్ఎస్ పాథలాజికల్ ల్యాబ్ లోని రికార్డులను స్వాధీన పరచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా డిప్యూటీ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఫ్యాక్స్ ఫైండింగ్ కమిటీ సభ్యులు ఏరియా ఆసుపత్రి సీనియర్ డిజిఓ వైద్య అధికారిని ఇతర సిబ్బందితో పాటు, భువనగిరి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సైలు ఆస్పత్రికి చేరుకున్నారు. ఇద్దరు మహిళల అబార్షన్ ఆపరేషన్ ప్రక్రియలో పాల్గొన్న ఇద్దరు నర్సులను పిలిచి వాంగ్మూలం తీసుకున్నారు, ఈ సందర్భంగా ప్రైవేటు ఆస్పత్రి నర్సులతో మాట్లాడుతూ ఇద్దరు మహిళలు కడుపు నొప్పితో తమ ఆసుపత్రికి వచ్చారని, వారి లింగ నిర్ధారణ జరిపిన అనంతరం అబార్షన్ చేసిన తీరు తెన్నేలను వివరించారు. ఈ సందర్భంగా భువనగిరి ఏరియా ఆసుపత్రి సీనియర్ డి జి ఓ డాక్టర్ మాలతి వారి వాగ్మూలాన్ని నమోదు చేసుకుంటూ బ్లడ్ బ్యాంక్ లేని ఆసుపత్రి, మత్తు డాక్టర్ లేకుండా అబార్షన్ ఆపరేషన్ ఎలా చేశారని నిలదీశారు. అబార్షన్ అనంతరం మృతి చెందిన పిల్లల బరువును తూకం చేశారా, అడ్మిట్ షీట్లో వీరి పేర్లను నమోదు చేశారా, పిల్లల పిండాలను ఏ కవర్ లో ఉంచి ఎక్కడ పడేశారని అడగగా, ప్లాస్టిక్ కవర్ ఉంచి చెత్త బుట్టలో వేసామని వారు డాక్టర్ తో తెలిపారు. అంతేగాక బేసిక్ నాలెడ్జ్ లేని మీరు ఆపరేషన్ లో ఎలా సహకరించారని, ఎల్లో కలర్లో పిండాలను ఉంచాలన్న పరిజ్ఞానం లేని మీరు ఎలా నర్సుగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. అంతేగాక అబార్షన్ నోట్ ఎవరు రాశారని విచారణ డాక్టర్ సిస్టర్ లతో నిలదీయగా నర్సులు ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ నిలబడ్డారు. ఇటువంటి కేసులు మెడికల్ లీగల్ కేసు కిందకి వస్తాయి కదా? మీరు స్థానిక పోలీసులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని వారితో ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీనియర్ ఏరియా ఆసుపత్రి డిజిఓ డాక్టర్ మాట్లాడుతూ మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపీ) ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ మేరకు మహిళలకు సురక్షితమైన చట్టబద్ధమైన గర్భస్రావాలను చేసేందుకు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ నిబంధనలు 2003 లో ప్రభుత్వం చేసిన చట్టాన్ని 2021లో కొన్ని సవరణలు చేసింది.


విచారణ జరుపుకున్న వాని విద్యుల డిప్యూటీ డిఎంహెచ్ఓ, ఏరియా ఆసుపత్రి డిజిఓ డాక్టర్

ప్రేరేపిత గర్భస్రావం శిక్షణ పొందిన డాక్టర్లు మాత్రమే చేయాలని, ఈ చట్టాన్ని ఉల్లంఘించి గర్భస్రావం చేస్తే భారత శిక్షా స్మృతీ 312 ప్రకారం ఉద్దేశపూర్వకంగా అబార్షన్ చేయ డం నేరంగా పరిగణించ బడు తున్నది. ప్రేరేపిత అబార్షన్ ఎంటిపీ నియమాల ప్రకారం గైనకాలజీ డాక్టర్ ప్రకృతి శాస్త్రంలో అనుభవం, శిక్షణ ఉన్నవారు మాత్రమే నిర్వహించాలి. అయా జిల్లా వైద్యాధికారి నుండి ఆనుమతి పొందిన ఆసుపత్రి 2003, 2021 చట్టం ప్రకారం ఏంటి పి, సేవలకోసం ఆమోదం పొంది ఉండాలి, అందుకు అనుగుణంగా ఎంటిపీ సేవలందించడానికి సంబంధిత అధికారులతో ఫారం-ఏ, నియమం 5, ఉప నియమం 2,6 ప్రకారం ప్రభుత్వ నుండి ఆముదం పొందిన వారు మాత్రమే ఎంటిపీ, డి ఎల్ సి ఆపరేషన్లు చేయాల్సి ఉంటుందని చట్టం స్పష్టం చేస్తుంది. అబార్షన్ చేసుకున్న ఆవిడ వివరాలు ఫారం-3, నిబంధన 5 ప్రకారం అడ్మిషన్ రిజిస్టర్ లో నమోదు చేసి అట్టి రికార్డును ఐదు సంవత్సరాల పాటు భద్రపరచాలి. అంతేగాక ఏంటిపి మహిళలకు అబార్షన్ చేయాలంటే ఎండి గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్, అనిస్తీసియా డాక్టర్ లతో ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ కలిగి ఉండాలి. ఆసుపత్రి చీఫ్ మెడికల్ అధికారి అబార్షన్ చేయబడ్డ మహిళలకు వివిధ రకాల పరీక్షలు ముందుగా నిర్వహించాలి. అంతేగాక ఆసుపత్రి చీఫ్ మెడికల్ అధికారి అబార్షన్ అయిన రోగికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించాలి. అంతేగాక ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ ప్రాక్టీషనర్ వీరితోపాటు నర్సింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో నమోదు చేసుకున్న నర్సులు ఆపరేషన్ థియేటర్లో డాక్టర్లకు గర్భ నిరోధక చట్టం కింద సేవలందించాలి. అంతేగాక గర్భం తొలగించబడిన స్త్రీల వివరాలను ఆసుపత్రి యాజమాన్యం గోప్యంగా ఉంచాలి. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన వైద్యులు శిక్షార్హులు. అంతేకాక జిల్లా వైద్యాధికారి మార్గ దర్శకాలను ఉల్లంఘించి ఎంటిపీ, పిసి మరియు పి ఎన్ డి టి చట్టం కింద శిక్షకు అర్హులవుతారు.

## చట్టాలను ఉల్లంగించి అన్హర్హులతో ల్యాబ్ లు?

అయ్యా ప్రాంతాలలో పాథాలజీ ల్యాబ్ లను స్థాపించడానికి బి ఎస్సి, డిగ్రీ లేక డిప్లమా విద్యార్హతలు అవసరం ఉంటుంది. కొన్ని సవరణల ప్రకారము ఎంబిబిఎస్ డాక్టర్ తో పాటు, ఎమ్మెస్సీ (పాథాలజీ)లో డిగ్రీ పొందిన వారు (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)లో ఆముదం పొంది పాథాలజీ ల్యాబ్ లను నిర్వహించు కోవాల్సింటుంది. అంతేగాక క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం పేథాలజీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం పొందాల్సింటుంది. ల్యాబ్‌లో కలిగి ఉన్న ప్రయోగశాలలో చేసే పరీక్షలను చేసేందుకు ఎన్ ఏ బి ఎల్ సర్టిఫికెట్ ల్యాబ్ లకు అవసరమని చట్టం స్పష్టం చేస్తుంది. ల్యాబ్ భద్రత, వ్యర్థాలు తొలగింపుకు అగ్నిమాపక, మున్సిపల్ విభాగాల నుండి ఎన్ ఓ సి పొందాల్సి ఉంటుంది. పేథాలజీ ల్యాబ్ లకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనల మేరకు లైసెన్స్ అవసరం. జిసిపి క్లినికల్ ప్రాక్టీస్ అక్రిడేషన్, ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ల్యాబ్ యజమానులు ట్రేడ్ లైసెన్స్ లను పొందాల్సి ఉంటుంది. అంతేగాక డీఎల్ఎంటి చేసిన వారు పేథాలజీలో విధులను నిర్వహించవచ్చు. కానీ వారికి మెడికల్ పాథాలజీ టెక్నాలజీలో అనుభవం ఉండాల్సి ఉంటుంది. ముఖ్యంగా సిటీ స్కాన్‌లో కంప్యూడెంట్ టోమో గ్రఫి, శరీర అంతర్గత భాగాలను, నిర్మాణాత్మక చిత్రాలను రూపొందిస్తుంది. అందుకు గాను రేడియాలోజీలో సర్టిఫైడ్ డాక్టర్ మాత్రమే సిటీ స్కాన్ చిత్రాలను తీయాల్సి ఉంటుంది. అంతేగాక రేడియో గ్రాఫర్ ఎక్స్ రే చిత్రాలను తీసేందుకు ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ చేసినవారు క్లినికల్ రిహాబిలిటేషన్‌లో అర్హత పొందాల్సిన ఉంటున్నది అటువంటి వారు, ఆస్ట్రో మెట్రి క్లినికల్ న్యూట్రి షన్, ఎక్స్రే మరియు ఎక్సరేజ్ సైనెసెస్, సైకాలజీ ఫార్మసీ, మెడికల్ మైక్రో బయాలజీ లో మూడు సంవత్సరాల అనుభవం కలిగిన ఎంఎస్సి డిగ్రీ అవసరమ వుతుంది. ఇవన్నీ అర్హతలు ఉన్నవారు మాత్రమే ప్రభు త్వం అనుమతించిన పేథాలజీ ల్యాబ్ లు, ప్రైవేట్ నర్సింగ్ హెూమ్‌లను జిల్లా వైద్యాధికారుల అనుమతులతో నిర్వహించాలని చట్టం చెబుతుంది. నిర్వహణపై గట్టి నిఘా ఉంచాల్సిన జిల్లా వైద్యాధికారులు చూసి చూడనట్లు మామూళ్ల మత్తులో వ్యవహరించడంతో వీధి వీధినా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అనుభవం ఉన్న అనుభవం లేకున్నా, మెడికల్ టెర్మనాలజీలో కనీస పరిజ్ఞానం, ఇంగ్లీష్ విద్యలో ప్రావీణ్యం లేని, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు పాథాలజీ విద్యలో ప్రావీణ్యం లేని పరీక్ష రిపోర్ట్ లు డిజిటల్ సంతకాలతో జారీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారూ. అంతేగాక డాక్టర్స్ డేన జిల్లా కలెక్టర్ హనుమంతరావు లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన మరుసటి రోజే ఇటువంటి సంఘటనలు వెలుగు చూడటం, ఆశ్చర్యం కలిగిస్తుందని పలువురు భావిస్తున్నారు. అంతేగాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రహరి గోడ అనుకొని నర్సింగ్ హెూంలు, పెథాలజీ ల్యాబ్ లు, సిటీ స్కాన్ల సెంటర్లు ప్రైవేట్ వ్యక్తులు వ్యాపార దృక్పథంతో ఏర్పాటు చేసేందుకు జిల్లా వైద్య అధికారి అనుమతులు ఇవ్వడం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులను తమ వైపు తిప్పుకుంటున్నారని సామాజిక కార్యకర్తలు పలుమార్లు ఆరోపించారు. భువనగిరి టౌన్ పోలీసులు ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుల పై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.


విచారణలో పాల్గొన్న టౌన్ సిఐ, ఎస్ఐ ఇతర సిబ్బంది

# పీసీసీ నాయకులను కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్భూపాల్‌ను, కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణలను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో, అలాగే పార్టీ కార్యక లాపాలలో యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా వారు పీసీసీ నాయకులను కోరారు. ఈ భేటీలో యువజన కాంగ్రెస్ ప్రతినిధులు తమ ఆకాంక్షలను పీసీసీ నాయకులకు వివరించారు. యువతకు అవకాశాలు కల్పిస్తే పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడానికి తమ వంతు పాత్ర పోషిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, యువ నాయకులు రాము పాల్గొన్నారు.

# ట్రంప్ హెచ్చరిక.. బ్రిక్స్ దేశాలపై 10శాతం అదనపు సుంకం



వాషింగ్టన్ : భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు. బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారీఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

# బిరబిరా కృష్ణమ్మ

## నేడు తెరుచుకోనున్న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు

## అధికార యంత్రాంగం సమాయత్తం

## 881 అడుగులకు చేరిన నీటి మట్టం

## ఆలమట్టి, నారాయణపూర్ గేట్లు బార్లా

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెడుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండడానికి మరో నాలుగు అడుగుల మేర అవసరం ఉండగా మంగళవారం మధ్యాహ్నానికి మరో రెండు అడుగుల మేర వరద నీరు చేరే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం నీటి మట్టం 881 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం పెరుగుతుండడం, ప్రస్తుతం ప్రాజెక్టులోకి లక్షా 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతూ ఉండడంతో ఉదయం వరకు రెండు లక్షల క్యూసెక్కులకు పైగా వరద ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం వరకు గేట్లను ఎత్తడానికి అధికారులు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భారీ నీటి పారుదల శాఖ మంత్రితో పాటు సాగునీటి శాఖ ఉన్నతాధికారులు తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంఎల్ఎలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఏపికి చెందిన సాగునీటి శాఖ అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం అందించినట్లు తెలిసింది.

మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాలలో నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో పాటు 6 వేల క్యూసెక్కుల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆంధ్రప్రదేశ్ పవర్ హౌస్ నుంచి దిగువ నాగార్జున సాగర్‌కు 27 వేల క్యూసెక్కులు, తెలంగాణకు చెందిన పవర్ హౌస్ ద్వారా మరో 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కర్ణాటకలోని ఆలమట్టి నుంచి లక్షా 12 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో గేట్లను ఎత్తి లక్షా 15 వేల క్యూసెక్కులను దిగువ నారాయణపూర్‌కు వదులుతున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు లక్షా 15 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా 30 గేట్లు ఎత్తి దిగువ జూరాల వైపునకు లక్షా 12 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో పాటు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండడంతో వరద క్రమక్రమంగా పెరుగుతోంది.

# ఎలుగుబంటి దాడిలో ముగ్గురు మృతి

మధ్యప్రదేశ్ లోని సిధి జిల్లాలో సంజయ్‌గాంధీ టైగర్ రిజర్వు సమీపాన గ్రామంలో ఎలుగుబంటి దాడికి ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు బబ్బూయాదవ్, దీనబంధు సాహు, సంతోష్ యాదవ్ గా గుర్తించారు. సోమవారం తెల్లవారు జామున బస్తువా గ్రామ సమీపాన దట్టమైన అడవిలో ఈ సంఘటన జరిగిందని పోలీస్ ఆఫీసర్ చెప్పారు. ఈ సంఘటనకు ఆగ్రహించిన గ్రామస్థులు కర్రలతో ఎలుగుబంటిని చావమోది చంపేశారని మార్వాస్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ భూపేష్ వయాస్ చెప్పారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రిలో చేర్చారు. ఈ సంఘటనపై అటవీశాఖ విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు.



# జీఓ 282 రద్దు చేయాలి

## కార్మిక సంఘాల ఆందోళనలు

## 10 గంటల పని విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

## హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో జీవో కాపీలను తగలబెట్టిన నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**




రాష్ట్రంలో పదిగంటల పని విధానానికి వ్యతిరేకంగా, జీవో నెంబర్ 282 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్తాధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అక్కడి నుంచి కార్మిక శాఖ కమిషనరేట్ వరకు (అంజయ్య భవన్) ప్రదర్శన నిర్వహించారు. 282 జీవోను రద్దు చేయాలని కోరుతూ కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అంతకుముందు క్రాస్‌రోడ్స్‌లో సీఐటీయూ సిటీ సెంట్రల్ కార్యదర్శి ఎమ్ వెంకటేష్, ఏఐటీయూసీ సిటీ కార్యదర్శి బాలరాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కె. సూర్యం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అనూరాధ, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకె. బోస్, ఏఐయూటీయూసీ రాష్ట్ర ఇన్‌చార్జి భరత్ మాట్లాడారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988లోని సెక్షన్ 16, 17లను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 282ను తీసుకురావడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తేనున్న నాలుగు లేబర్‌కోడ్‌లను రాష్ట్రంలో అమలుకు మార్గం సుగమం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జీఓను తెచ్చిందని విమర్శించారు. వెంటనే జీవో 282ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో రాష్ట్ర కార్మికవర్గమంతా ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జీవోపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసన తెలపాలని కోరారు. బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇలా బూర్జువా పార్టీలు ఏవైనా కార్మికులను దోపిడీ చేసి పెట్టుబడిదారులకు మరిన్ని లాభాలు కట్టబెట్టే నిర్ణయాలే తీసుకుంటున్నాయని చెప్పారు. కార్మికుల పక్షాన ఎవరూ మాట్లాడట్లేదనీ, ఓట్ల కోసం మభ్య పెడుతున్నారనీ, ఈ విషయాలను కార్మికులు గమనించాలని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకుంటున్న వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. జీవో 282 రద్దు చేసే దాకా కార్మికులు పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, కూరపాటి రమేష్, పి. శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ, వీఎస్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ సునీత, పి. రాజారావు, దశరథ్, మహేందర్, రాష్ట్ర నాయకులు ఎస్ఎస్ఆర్ఎ ప్రసాద్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ, ఏఐటీయూసీ సిటీ నాయకులు వెంకట్రావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు శివబాబు, టిఎన్‌టి యుసి నాయకులు బాబారు, హెచ్ఎంఎస్ నగర ప్రధాన కార్యదర్శి అంజిత్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా.. జీవో నెంబర్ 282ను తక్షణం రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. పని గంటల పెంపుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం సీఐటీయూ, ఇతర వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి జీవో ప్రతులను దహనం చేశారు. సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సంతోష్ నగర్‌లో జీవో ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొన్నారు.